## న్యూస్ బాక్స్

### గోదావరి కళా సంఘాల సమాఖ్య వార్షికోత్సవ సన్నాహక సమావేశం

కోల్‌సిటీటౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖనిలో గోదావరి కళా సంఘాల సమాఖ్య 30వ వార్షికోత్సవాన్ని భారీఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు గురువారం స్థానిక ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. కళాకారులు హాజరై వేడుకల నిర్వహణకు సలహాలు, సూచనలు చేశారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్‌లతో పాటు కలెక్టర్‌ను కూడా ఆహ్వానించాలని, కళా రూపాలతో నగరంలో ర్యాలీ నిర్వహించాలని, సమాఖ్యలో పనిచేసిన కళాకారులను, అన్ని సంఘాలను ఆహ్వానించి వ్యవస్థాపక సభ్యులను సత్కరించాలని పేర్కొన్నారు. సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాసిపాక రాజమౌళి, సోగాల వెంకటి మాధరి శ్రీనివాస్, గద్దల శశిభూషన్, నాగుల శ్రీనివాస్, మేకప్ అంజన్న, రేణిగుంట్ల రాజమౌళి, అట్ల జగ్గయ్య, పోతుల చంద్రపాల్, సంతోష్, ఠాగూర్ ధన్‌సింగ్, కాసర్ల పోచమల్లు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### టీబీ వ్యాధిపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంగపేట, వెన్నంపల్లి గ్రామాల్లో గురువారం టీబీ వ్యాధిపై అవగాహనన సదస్సు జరిగింది. నిక్షయ్ శివిర్ 100రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం తెమడ పరీక్షల కోసం గ్రామస్థుల నుంచి శాంపిల్స్ సేకరించారు. టీబీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెచ్‌ఈవో ఆరెపల్లి లక్ష్మణ్, ఎంఎల్‌హెచ్‌పీ అమృతభవాని, ఏఎన్‌ఎం శైలజ పాల్గొన్నారు.

### రోడ్డు పనులకు మోక్షం

ఎలిగేడు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లాలపల్లి నుంచి చీమలపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు సుమారు కిలోమీటర్నర రోడ్డు పనులు గురువారం ఎట్టకేలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులకు సీఆర్ఆర్ నిధుల కింద ప్రభుత్వం రూ.కోటి 60లక్షల నిధులను మంజూరుచేసింది. రెండుసెలల క్రితం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు భూమిపూజ చేశారు. కాగా, త్వరగా రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరుతున్నారు.

### పేదలకు అందుబాటులో సర్కారు వైద్యం

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు



జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రి

8

### సుల్తానాబాద్ పట్టణాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

8

# స్యాండ్ టాక్సీకి తాత్కాలిక విరామం

- ప్రారంభమైన ఉచిత ఇసుక సరఫరా
- నిర్ణీత ధరలకు మించి వసూలు చేస్తే చర్యలు
- నిబంధనలు అతిక్రమిస్తే రూ.25 వేలు జరిమానా



ట్రాక్టర్‌లో ఇసుక నింపుతున్న కూలీలు(ఫైల్)

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు గతంలో తీసుకువచ్చిన స్యాండ్ టాక్సీ విధానానికి తాత్కాలికంగా విరామం ప్రకటించారు. జిల్లా ప్రజలకు ఎలాంటి పన్నులు వసూలు చేయకుండా ఉచితంగానే ఇసుకను అందజేయాలని కలెక్టర్ కొత్త ఇసుక పాలసీని తీసుకవచ్చారు. గురువారం నుంచి ఉచిత ఇసుక రవాణాను ప్రారంభించారు. జిల్లాల పునర్విభజన అనంతరం కొత్తగా ఏర్పడిన పెద్దపల్లికి కలెక్టర్‌గా వచ్చిన డాక్టర్ అలుగు వర్షిణి జిల్లాలోగల మానేరు, గోదావరి నదుల నుంచి, హుస్సేనిమియా వాగు నుంచి పెద్ద ఎత్తున జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టారు. ప్రజలకు సులువుగా ఇసుకను అందించాలనే ఉద్దేశంతో ఒక పాలసీని తీసుకవచ్చారు. ఆన్‌లైన్ ద్వారా కావాల్సిన ఇసుక కోసం బుకింగ్ చేసుకున్న 24 గంటల్లోగా నిర్ణీత ప్రదేశానికి ఇసుక సరఫరా చేసే విధంగా పాలసీని రూపొందించారు.

మానేరు, గోదావరి తీర ప్రాంత గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల యజమానులను ఈ పాలసీలో భాగస్వామ్యం చేశారు. ఒక్కో ట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయల డిపాజిట్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేశారు. ఆన్‌లైన్‌లో ఆయా రీచ్‌ల నుంచి ప్రజలు బుకింగ్ చేసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ అయిన ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేయడం ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు ఇసుక రవాణా చేసే విధంగా పాలసీని రూపొందించారు. రిజిస్టర్డ్ ట్రాక్టర్లకు జీపీఆర్ఎస్ పరికరాలను అమర్చి పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ట్రాకింగ్ చేసి వాటి మూమెంట్‌ను ఎప్పటికప్పుడు ఆరా తీశారు. నిర్ణీత దూరాన్ని బట్టి ధరలు నిర్ణయించారు. వాటి ప్రకారం ఇసుక కావలసిన వారు మీ సేవా కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పించారు.

ఈ విధానాన్ని 2017 ఫిబ్రవరి నుంచి అమల్లోకి తీసుకు వచ్చారు. ఈ విధానం వల్ల జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టడంతో పాటు ప్రమాదాల నివారణ జరిగింది. అలాగే ప్రభుత్వానికి ఆదాయం సమ కూరింది. ట్రాక్టర్ల యజమాలతో పాటు కూలీలకు కూడా ఉపాధి లభించింది. ఈ విధానాన్ని అప్పటి మంత్రి కేటీఆర్ పరిశీలించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దీనిని అమలు చేయాలని ఆదేశంచారు. దీంతో కొన్ని జిల్లాల్లో

మిగతా 8వ పేజీలో..



### రేపటిలోగా కార్యాలయాల తరలింపు పూర్తికావాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఎంపీడీవో కార్యాలయ ఆవరణను తనిఖీ చేస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లిరూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోని పలు శాఖల కార్యాలయాల తరలింపు ఈనెల 18 శనివారంలోపు పూర్తికావాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ భవనాల్లో అనువైన చోటు ఎంపిక చేసుకోవాలని, అవసరమైతే ప్రైవేటు భవనాలను సైతం ఎంచుకోవాలని, జనవరి 18 శనివారంలోపు కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కరీంనగర్ రీజనల్ మేనేజర్ రాజు ఆర్టీసీ ఈఈ పోచయ్య లింగం, డిపో మేనేజర్ గోదావరిఖని నాగభూషణం, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### పోలీస్ శాఖలో కష్టపడే వారికి మంచి గుర్తింపు..

- రామగుండం సీపీ శ్రీనివాస్



సీపీ శ్రీనివాస్‌కు మొక్కను అందజేస్తున్న పదోన్నతి పొందిన అధికారులు

కోల్‌సిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పోలీస్‌శాఖలో కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు వస్తుందని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్‌లో పనిచేస్తున్న 13మంది ఏఎస్‌ఐలకు ఎస్‌ఐగా పదోన్నతి లభించడంతో వారికి గురువారం కమిషనరేట్ కార్యాలయంలో పదోన్నతి ర్యాంకు చిహ్నాన్ని అలంకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు మరింత బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణయుతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్‌శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ప్రతాప్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

### రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

కోల్‌సిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించడంతోనే వాహనాల ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని రామగుండం ఎంవీఐ సంతోష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సడక్ సురక్ష అభియాన్ పేర ట్యాక్సీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లకు ప్రయాణీకుల రక్షణే ప్రధానమని, డ్రైవర్ల చేతుల్లోనే ప్రయాణీకుల భద్రత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్యాక్సీ అసోసియేషన్ అధ్యక్షులు మొండెద్దుల మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కట్కూరి జనార్ధన్, ఉపాధ్యక్షుడు బంజార శ్రీనివాస్, రవి, బూడిద శ్రీనివాస్, కంచు మల్లేష్, తోట మహేందర్, తోటపల్లి సతీష్, పులి నేతాజీ పాల్గొన్నారు.

### యువత ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

ఓదెల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా, ఉన్నత లక్ష్యంను నిర్ధేశించుకోవాలని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ అన్నారు. మండలంలోని అబ్బిడిపల్లిలో గురువారం ఎస్సై గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దురలవాట్లకు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీ నంబర్లను చెప్పవద్దని సూచించారు.

### దేవునిపల్లి ఆలయ అభివృద్ధికి కృషి

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



నూతన ధర్మకర్త మండలితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవునిపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. ఆలయ నూతన కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలుకగా, ఆలయంలో స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, ధర్మకర్తలు శ్రీపతి సుమన్, ఆడెపు సౌందర్య, ఇట్యాల సతీష్, తాల్లపల్లి రాజమౌళి, గాజుల సురేష్, ముడుసు శ్రీనివాస్, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఆలయ పూజారి లక్ష్మీనరసింహచార్యులను దేవాదాయ ఇన్‌స్పెక్టర్ సుజాత, కార్యనిర్వాహక అధికారి ముద్దసాని శంకర్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ ఆలయ ఆవరణలో పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన ఈవో శంకర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. మాజీ జడ్పీటీసీ బండారి రాంమూర్తి, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్, బొక్కల సంతోష్, పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఎడెల్లి శంకర్, బొంకూరి అవినాష్, ఆరె సంతోష్, కలబోయిన మహేందర్, గుర్రాల రాజు, చీకటి లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### పారిశుధ్యంపై కార్యదర్శులు శ్రద్ధ వహించాలి



నర్సాపూర్‌లో చెత్త తరలింపును పరిశీలిస్తున్న అధికారులు

ఎలిగేడు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నర్సాపూర్, నారాయణపల్లి, ఎలిగేడు గ్రామాల్లో ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో ఎండీ ఆరీఫ్‌లు సందర్శించారు. పారిశుధ్య పనులు, ఇంటింటికీ చెత్త సేకరణ రోడ్లకు ఇరువైపులా ఉన్నచెత్తను శుభ్రం చేయించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించవలసి ఉంటుందని చెప్పారు. అనంతరం వారు నర్సరీ పరిశీలించి విత్తనాలు నాటే పనులను పర్యవేక్షించారు. అలాగే సెగ్రిగేషన్ షెడ్లలో తడి, పొడిచెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లలిత, పాపన్న, అంజలి, టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పథకాల అర్హుల జాబితాను జీపీల్లో ప్రదర్శించాలి : కలెక్టర్

కాల్వశ్రీరాంపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన 4పథకాల కార్యక్రమాలకు సంబంధించిన అర్హుల జాబితాను శనివారం నుంచి గ్రామపంచాయతీల్లో, అన్ని మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం మండలంలోని మంగపపేట గ్రామంలో జరుగుతున్న రేషన్‌కార్డు, రైతుభరోసా సర్వేలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామాలలో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాయలంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు పెంచాలని, ఎన్సిడి, ఆభా కార్డులు ఈనెల 31లోపు పూర్తి చేయాలని, వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట మండల ఇన్‌చార్జి డీసీఈవో శ్రీమాల, తహసీల్దార్ వకీల్, ఎంపీడీవో రామ్మోహన్‌చారి, వ్యవసాయ అధికారి నాగార్జున, ఏవీవో మంజుల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

● ముత్తారం (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలకు సంబందించిన అర్హుల జాబితాను శనివారం నుంచి అన్ని గ్రామపంచాయతీల్లో ప్రదర్శించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ మండలంలో కొనసాగుతున్న సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. వెంట డీసీవో శ్రీమాల, తహసీల్దార్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన అధికారులు



సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ అరుణశ్రీ



కార్యదర్శులతో మాట్లాడుతున్న డీపీవో వీర బుచ్చయ్య

కోల్‌సిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రామగుండం నగరపాలక సంస్థలో ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డుల లబ్ధిదారుల ఎంపికపై జరుగుతున్న సర్వే తీరును గురువారం అదనపు కలెక్టర్, రామగుండం కమిషనర్ అరుణశ్రీ పరిశీలించారు. స్థానిక 38వ డివిజన్ ఇందిరానగర్‌లో పర్యటించారు. 21, 22, 23 తేదీల్లో 50 డివిజన్లలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని, ఈలోపు పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, రెవెన్యూ సూపరింటెండెంట్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు పాల్గొన్నారు.

● ధర్మారం (ఆంధ్రజ్యోతి) : మండలంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని డీపీవో వీర బుచ్చయ్య అన్నారు. గురువారం ఆయన మండలంలోని కటికెనపల్లి, మేడారం, ధర్మారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాల సర్వేల విషయంలో పలు సలహాలు, సూచనలు చేశారు. తహసీల్దార్ ఆరీఫొద్దీన్, ఎంపిడీవో ఐనాల ప్రవీణ్ కుమార్, ఎంపీవో కే. రమేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

● మంథని (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో జరుగుతున్న నూతన రేషన్‌కార్డుల సర్వేను చైర్‌పర్సన్ పెండ్రి రమ-సురేష్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ ఎన్ మనోహర్ ప్రభుత్వం నుంచి వచ్చిన జాబితాను వార్డుల్లో కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లతో కలిసి పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ పెండ్రి రమ-సురేష్‌రెడ్డి పరిశీలించి అర్హులందరికి కార్డు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యంగా లేని భూముల పరిశీలన

ఓదెల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జడ్పీ సీఈవో నరేందర్ రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సాగుకు యోగ్యంగా లేని భూములను తనిఖీ చేశారు. రెండు బృందాలుగా విడిపోయిన అధికారులు ఓదెల, కొలనూర్, పొత్కపల్లి, కనగర్తి, గుంపుల తదితర గ్రామాలలో పర్యటించి సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించారు. ఈనెల 20వరకు గుర్తించి, 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి వాటి ఆమోదం త ర్వాత ప్రభుత్వానికి నివేదకలు పంపిస్తామని సీఈవో అన్నారు. కార్య క్రమంలో ఎంపీడీవో తిరుపతి, ఏవో భాస్కర్ ఏవోలు పాల్గొన్నారు.

● కోల్‌సిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని మల్యాపూర్ గ్రామంలో గురువారం రైతు భరోసాపై రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సర్వే జరిపారు. వ్యవసాయోగ్యమైన భూములను నిర్ధారించారు. ప్లాట్లు, ఇండ్లు నిర్మించిన భూమిని జాబితా నుంచి తొలగించాలని నిర్ణయించారు. ఈనెల 17, 18తేదీల్లో మండలంలోని ఏడు గ్రామాల్లో సర్వే నిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు.



పొత్కపల్లిలో సర్వేలో పాల్గొన్న జడ్పీ సీఈవో నరేందర్

### గ్రామ, వార్డు సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక

- దళారులతో అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

పెద్దపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఈనెల 26వ తేదీన కొత్తగా అమలుకానున్న నాలుగు పథకాల ద్వారా లబ్ధిదారులను గ్రామ, వార్డు సభల ద్వారానే ఎంపిక చేస్తామని, ఈ విషయమై దళారులతో అప్రమత్తంగా ఉండాలని, వారిని నమ్మి మోసపోవద్దని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలకు అర్హులను గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ఎంపిక చేస్తామన్నారు. అర్హుల ఎంపికకు దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని, ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామని డబ్బులు ఇవ్వమంటూ ఎవరైనా వస్తే నమ్మి ప్రజలు మోసపోవద్దని, కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు నేరుగా ఇంటికి వచ్చి వివరాలు తీసుకొని అర్హులైన వారిని ఎంపిక చేసి గ్రామ, వార్డు సభలో ఆ జాబితాను చదివి వినిపించి, ప్రజలందరి ఆమోదంతో సదరు జాబితాను ఫైనల్ చేస్తారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు తప్పనిసరిగా అందుతాయని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.

## కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మంగళవారం కోర్టు మంజూరు చేసిన బెయిల్‌కు సంబంధించి గురువారం కరీంనగర్ కోర్టుకు హాజరై పూచికత్తులను సమర్పించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 12న జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజీవ్ కుమార్‌తో గొడవకు సంబంధించి కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రెండు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. రెండు కేసుల్లో అతడిని సోమవారం రాత్రి అరెస్టు చూపిన పోలీసులు మంగళవారం ఉదయం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా షరతులతో కూడిన బెయిలు మంజూరు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం కౌశిక్‌రెడ్డి నలుగురు వ్యక్తులను పూచీకత్తులుగా కోర్టుకు సమర్పించగా కోర్టు స్వీకరించింది.

## డ్రంకెన్‌డ్రైవ్ కేసులో 9 మందికి జరిమానా

శంకరపట్నం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలంలో 9మందికి డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమానా విధించినట్లు ఎస్‌ఐ కొత్తపల్లి రవి తెలిపారు. ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన తొమ్మిది మందిని హుజూరాబాద్ కోర్టులో గురువారం హాజరు పరిచారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఈశ్వరయ్య తొమ్మిది మందికి రూ.11వేల జరిమానా విధించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపొద్దని సూచించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## పోస్టల్ వ్యవస్థలో కీలకం

# పిన్‌కోడ్







- బట్వాడాను సులభతరం చేసేందుకు రూపకల్పన
- ఈ నెల 21 వరకు పిన్‌కోడ్ వీక్

**పోస్టల్ వ్యవస్థలో కీలకమైనది పిన్‌కోడ్.. ఏదైనా ఉత్తరం కాని, పార్సల్ కాని సంబంధిత చిరునామాకు వెళ్లాలంటే ఆ ప్రాంతం పిన్‌కోడ్ ఉండాల్సిందే.. ప్రస్తుతం ఈ కామర్స్‌లోనూ పిన్‌కోడ్ కీలక పాత్ర వహిస్తోంది. ఆయా సంస్థలు పిన్‌కోడ్ ఎంటర్ చేసిన తర్వాతనే ఆ ప్రాంతంలో వస్తువుల డెలివరీ సౌకర్యం ఉందా.. లేదా అనే విషయం తెలుపుతాయి. భారతీయ తపాల శాఖ ప్రతి సంవత్సరం జనవరి 15 నుంచి 21 వరకు పిన్‌కోడ్ వీక్‌ను నిర్వహిస్తోంది.. ఈ నేపథ్యంలో పిన్‌కోడ్ గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..**

భగత్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): భారతీయ తపాలా శాఖ బట్వాడా సులభతరం చేసేందుకు పిన్‌కోడ్ వ్యవస్థను ప్రవేశ పెట్టింది. భారతీయ తపాలా శాఖ ఉపయోగించే పోస్టల్ కోడ్ సిస్టమ్‌లో పిన్‌కోడ్ ఆరు అంకెలను సూచిస్తున్నది. 1972 ఆగస్టు 15వ తేదీన భారతీయ తపాలా శాఖ అదనపు కార్యదర్శి శ్రీరామ్ భికాజీ వేలంకర్ పిన్‌కోడ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. తప్పుడు చిరునామాలు, సారూప్య స్థలాల పేర్లు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రజలు ఉపయోగించే భాషలపై ఉన్న గందరగోళాన్ని తొలగించేందుకు పిన్‌కోడ్‌ను రూపొందించారు. దీంతో మాన్యువల్ సార్టింగ్, డెలివరీ సులభతరమైంది.

**పిన్ నిర్మాణం**

**భారతీయ తపాలా వ్యవస్థలో పోస్టల్ జోన్, సబ్‌జోన్, సార్టింగ్ జిల్లా, పోస్ట్ ఆఫీస్‌లను సూచించే విధంగా పిన్‌కోడ్ నిర్మాణాన్ని చేశారు. మొదటి అంకె పోస్టల్ జోన్‌ను, రెండో అంకె సబ్‌జోన్‌ను, మూడవ అంకె సార్టింగ్ జిల్లాను, తర్వాత మూడెంకలు పోస్ట్ ఆఫీస్ చిరునామాను సూచించే విధంగా పిన్‌కోడ్‌లను రూపొందించారు.**

**డెలివరీ వ్యవస్థ**

**ప్రతి పిన్ డెలివరీ చేయాల్సిన పోస్ట్ ఆఫీస్‌కు మ్యాప్ చేసి ఉండడంతో డెలివరీ చేయడం సులభతరమైంది. పిన్‌కోడ్‌లో మొదట ప్రధాన తపాలా కార్యాలయం, తర్వాత సబ్ పోస్టాఫీస్, తర్వాత బ్రాంచి పోస్టాఫీస్‌ల నంబర్ల ద్వారా బట్వాడాలో సమస్యలు పరిష్కారమయ్యాయి.**

**ఉమ్మడి జిల్లాలో..**

ఉమ్మడి కరీంనగర్‌లో జిల్లాలో తపాలా శాఖ రెండు డివిజన్‌లుగా విస్తరించి ఉన్నది. కరీంనగర్, పెద్దపల్లి డివిజన్లుగా ఉన్నాయి. కరీంనగర్ డివిజన్‌లో కరీంనగర్, జగిత్యాలలలో రెండు తపాలా ప్రధాన కార్యాలయాలు ఉండగా, కరీంనగర్ పిన్‌కోడ్ 505 001 నుంచి పిన్‌కోడ్ వ్యవస్థ మొదలయింది. కరీంనగర్‌లో 52 సబ్ పోస్టాఫీసుల్లో 48 పిన్‌కోడ్‌లు ఉన్న పోస్టాఫీసులు ఉన్నాయి. మిగతా ఆరు టౌన్ సబ్ పోస్టాఫీసులు కరీంనగర్ పట్టణంలో-4, జగిత్యాలలో-1, సిరిసిల్లలో-1 పోస్టా ఫీసులు ఉన్నాయి. కరీంనగర్ డివిజన్ వ్యాప్తంగా 389 బ్రాంచి పోస్టాఫీసులు ఉన్నాయి. బ్రాంచి పోస్టాఫీసుల్లో సబ్‌పోస్టాఫీసుకు అనుసంధానమైన పిన్‌కోడ్ ద్వారానే బ్రాంచి పోస్టాఫీసుల్లో ఉత్తరాలు బట్వాడా చేస్తున్నారు. పెద్దపల్లిలో డివిజన్‌లో పెద్దపల్లి, హుజూరాబాద్ ప్రధాన తపాలా కార్యాలయాలుకాగా, 40 సబ్ పోస్టాఫీసులకు నాలుగు టౌన్ సబ్‌పోస్టాఫీసులు ఉన్నాయి. ఇందులో పెద్దపల్లి-2, గోదావరిఖని-1, హుజూరాబాద్-1 టౌన్ పోస్టాఫీసులు ఉన్నాయి. బ్రాంచి పోస్టాఫీసులు 260 ఉన్నాయి. పెద్దపల్లి డివిజన్ వ్యాప్తంగా 36 సబ్ పోస్టాఫీసులకు పిన్‌కోడ్ వ్యవస్థ ఉంది. వీటి కిందున్న 260 బ్రాంచి పోస్టాఫీసులకు ఉత్తరాలను బట్వాడా చేస్తున్నారు. తపాలాశాఖ పూర్తిగా ఉత్తరాల బట్వాడాతోపాటు, తపాలా కార్యకలాపాలన్నీ పిన్‌కోడ్ వ్యవస్థ ద్వారానే చేపడుతున్నది.

## అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ



సాక్షులను విచారిస్తున్న ఏసీపీ శుభం ప్రకాష్ నాగ్రోలు

గన్నేరువరం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో బుధవారం నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపై గురువారం కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ నాగ్రోలు విచారణ చేపట్టారు. మండలంలోని సాంబయపల్లి గ్రామానికి చెందిన గడ్డం మహేందర్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన తన స్నేహితులు అనిల్‌రెడ్డి, అనంతరెడ్డి, తిరుపతిరెడ్డి కలిసి కారులో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ మంగళవారం రాత్రి మైలారంలోని ఎస్సీ కాలనీ నుండి వెళుతున్నారు. ఆ సమయంలో కాలనీవాసులు కారును ఆపి వారిని మందలించారు. దీంతో కోపంతో మద్యం మత్తులో మహేందర్‌రెడ్డి అతడి స్నేహితులు కాలనీవాసులను కులం పేరుతో దూషించి బండరాయిలతో దాడి చేశారు. కాలనీవాసులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వీరంగం సృష్టించిన యువకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్సీ కాలనీకి చెందిన జక్కనపల్లి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గురువారం ఏసీపీ మైలారం గ్రామంలో సాక్షులను విచారించి వాంగ్మూలం తీసుకున్నారు. ఏసీపీ వెంట స్థానిక ఎస్‌ఐ తాండ్ర నరేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు

ఎలిగేడు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపల్లిలో జరిగిన చోరీ కేసును జూలపల్లి పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. గత ఏడాది డిసెంబరు 27న ఉదయం 11గంటల సమయంలో అట్టేపల్లి లక్ష్మి(70)అనే వృద్ధురాలిని కొట్టి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును దొంగిలించారు. గాయాలపాలైన వృద్ధురాలు అపస్మారక స్థితిలో ఉండడంతో స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధురాలు రెండురోజుల తరువాత మృతిచెందింది. దీంతో పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. చివరకు స్థానికులే దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చి కొత్తిరెడ్డి వేమరెడ్డి, గందం రవి, మడిగే అఖిలసాయి, గ్యాజంగి లక్ష్మణ్‌లను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో కేసు ఛేదించిన ఎస్సై నరేష్‌కుమార్, ఏఎస్సై తిరుపతి, హెచ్‌సీ శాంతయ్య, పీసీ స్వామిలను ఉన్నతాధికారులు అభినందించారు.

## ప్రైవేటు ఉపాధ్యాయుడి ఆత్మహత్య

మల్లాపూర్, జనవరి, 16 (ఆంధ్రజ్యోతి): మల్లాపూర్ మండల కేంద్రం శివారులో ప్రైవేటు ఉపాధ్యాయుడు గురువారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కేరళ రాష్ట్రం అల్లాపి జిల్లా కొట్టనాడు మండలంలోని తగ్గిడి గ్రామానికి చెందిన శరదమందిరం రాజేష్(52)కు 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఉపాధి కోసం ఆరేళ్ల క్రితం మండలంలోని కొత్తదాంరాజు పల్లికి వచ్చి ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఏళ్లు గడిచినా పిల్లలు పుట్టకపోవడంతో భార్య గొడవ పెట్టుకుని పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఒంటరిగా ఉన్న రాజేష్ మనస్తాపానికి గురై మల్లాపూర్ మండల కేంద్రం శివారులోని దుబ్బగుట్ట ప్రాంతంలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడిగా గుర్తించి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## బైక్ ఢీకొని వృద్ధురాలి మృతి

మంథని, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మంథని మున్సిపల్ పరిధిలోని పాతపెట్రోల్ పంప్ చౌరస్తా సమీపంలో బైక్ ఢీకొని మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన తాటి కమల(63) గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు కమల కూరగాయల కోసం మంథనికి వచ్చి తిరిగి సూరయ్యపల్లికి నడిచి వెళ్తుండగా రంజిత్ అనే యువకుడు బైక్‌పై వస్తూ ఆమెను వెనుక నుంచి ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## లోన్ డబ్బులు కట్టాలన్నందుకు..

# బ్యాంక్ ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- కేసు నమోదు చేసిన పోలీసులు

ధర్మపురి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్ ఎదుట సోమ మల్లేశం అనే వ్యక్తి పెట్రోల్ పోసుకుని గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బుగ్గారం మండలంలోని మద్దునూర్ గ్రామానికి చెందిన మల్లేశం తండ్రి సోమ రాజమల్లయ్య గతంలో తన భూమి తాకట్టు పెట్టి బ్యాంక్ నుంచి మార్టిగేజ్ లోన్ తీసుకున్నాడు. రెండేళ్ల వరకు బ్యాంక్ ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టిన రాజమల్లయ్య అనంతరం మృతి చెందాడు. తరువాత బ్యాంక్‌కు భూమి తాకట్టు పడి ఉండగానే మల్లేశం తన తల్లి, భార్య, తన పేరట ఇటీవల విరాసత్ చేయించాడు. బ్యాంక్ ఇన్‌స్టాల్‌మెంట్స్ పెండింగ్‌లో ఉన్నాయని మల్లేష్‌కు బ్యాంక్ అధికారులు సమాచారం అందించారు. బ్యాంక్ లోన్ కడుతానని చెప్పి అప్పటి నుంచి మల్లేష్ తప్పించుకుంటున్నాడు. ఇటీవల తన తల్లి బ్యాంక్ అకౌంట్‌లో ధాన్యం విక్రయించగా వచ్చిన డబ్బులు జమయ్యాయి. తన తల్లిని తీసుకుని బ్యాంక్ వచ్చి డబ్బులు డ్రా చేస్తుండగా అధికారులు లోన్ విషయం మాట్లాడారు. దీంతో బ్యాంక్ అధికారులు, మల్లేష్ మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. దీంతో ఆగ్రహించిన సోమ మల్లేశం పెట్రోల్ ఒంటిపై పోసుకునేందుకు ప్రయత్నం చేయగా బ్యాంక్ అధికారులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి సముదాయించారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తన తల్లి పేరట బ్యాంక్‌లో ఉన్న సుమారు 3 లక్షల వరకు డబ్బులు లోన్ కింద కట్ చేసి లోన్ క్లియర్ చేశారు. దీంతో మల్లేశం ఆగ్రహం వ్యక్తం చేసి బ్యాంక్ అద్దాలు పగుల గొట్టడంతో పాటు గొడవకు దిగారు. దీంతో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మల్లేశం గతంలో భార్యను చంపి జైలుకు వెళ్లి వచ్చినట్లు కేసు కూడా ఉంది.



ఆత్మహత్యాయత్నం చేసిన సోమ మల్లేశం

## శతాధిక వృద్ధురాలు మృతి



శ్రీపల్లి గంగమ్మ

కోరుట్లరూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు శ్రీపల్లి గంగమ్మ (109) బుధవారం రాత్రి మృతి చెందింది. గంగమ్మ వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన ట్లు బంధువులు తెలిపారు. గంగమ్మ భర్త భూమయ్య 20 ఏళ్ల క్రితం మృతి చెందాడు. గంగమ్మ గ్రామంలో తన ఇంట్లో నివాసం ఉంటోంది. గంగమ్మకు ముగ్గురు కొడుకులు, ఐదుగురు కూతుళ్లున్నారు. గంగమ్మ అంత్య క్రియలు గ్రామంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్థులు నిర్వహించారు.

## బైక్ అదుపు తప్పి యువకుడు



సంజయ్(ఫైల్)

ధర్మారం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): బైక్ అదుపు తప్పి యువకుడు మృతిచెందిన ఘటన ధర్మారం మండలంలో జరిగింది. ఎస్‌ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన నెరువట్ల సంజయ్(23) వ్యక్తిగత పనిమీద ధర్మారం వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో కటికెనపల్లి గ్రామశివారులో బైక్ అదుపు తప్పి సంజయ్ కిందపడ్డాడు. రోడ్డుపై పడడంతో యువకుడి తలకు తీవ్రగాయాలై అక్కడి కక్కడే మృతిచెందాడు. సంజయ్ తండ్రి నెరువట్ల రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపారు.

## సౌదీ బాధితుడి సమస్యపై స్పందించిన సీఎంవో

జగిత్యాల అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలో చిక్కుకున్న జగిత్యాల పట్టణానికి చెందిన కుక్కల భీమయ్యను భారతదేశానికి రప్పించాలని అతని భార్య గంగలక్ష్మి మెయిల్ ద్వారా ముఖ్యమంత్రికి చేసిన విజ్ఞప్తికి గురువారం ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించింది. సాధారణ పరిపాలనా శాఖ ప్రవాసీ భారతీయుల విభాగం కార్యదర్శి రఘునందన్‌రావు ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల శాఖకు సౌదీ అరేబియాలోని భారత రాయబారికి సమాచారం పంపారు. భీమయ్య కుమారుని శస్త్ర చికిత్స కోసం భీమయ్య ఎముక మూలుగ అవసరం కావడంతో భీమయ్య అత్యవసరంగా భారతదేశానికి రావాల్సి ఉంది. ఎన్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఎక్స్‌లో చేసిన విజ్ఞప్తికి స్పందించిన సౌదీలోని సామాజిక సేవకులు గాజుల నరేష్ ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన ఒకరి అరెస్ట్

తంగళ్లపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పోలీసు విధులకు ఆటంకం కలిగించిన తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె గ్రామానికి చెందిన గుండి ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ రాంమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీన రాత్రి గుండి ప్రశాంత్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ వద్ద బహిరంగంగా మద్యం సేవిస్తున్నాడు. విధుల్లో భాగంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు ప్రశాంత్‌ను వివరాలు అడగగా దురుసుగా ప్రవర్తిస్తూ పోలీసులను నెట్టివేసి విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ ప్రశాంత్ ఫిర్యాదు మేరకు గుండి ప్రశాంత్‌ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూలవాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వట్టిమల్ల గ్రామానికి చెందిన బాణాల రమేష్ తన ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని కోనరావుపేట పోలీస్‌స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు.

## మోటార్‌సైకిళ్ల దొంగ అరెస్టు

- మూడు బైక్‌లు స్వాధీనం
- వెల్లడించిన పెద్దపల్లి ఏసీపీ కృష్ణ



ఎస్సై శ్రావణ్‌కు రివార్డు అందజేస్తున్న ఏసీపీ కృష్ణ

సుల్తానాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాల దొంగను సుల్తానాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి మూడు మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ వివరాలను వెల్లడించారు. సుల్తానాబాద్ ఇందిరానగర్‌కు చెందిన ఎండీ ముభాషీర్, సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కాల్వ రాహుల్, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన పిక్కల రాములు తమ బైక్‌లు చోరీకి గురైనట్టు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీలపై సుల్తానాబాద్ ఎస్‌ఐ శ్రావణ్ కుమార్, పోలీసు బృందం దర్యాప్తు చేస్తున్న సందర్భంలో పాత నేరస్థుడు అల్లీపూర్ గ్రామానికి చెందిన బాలసాని అజయ్‌పై అనుమానం వచ్చింది. అతడి ఇంటిని తనిఖీ చేయగా ఇంట్లో మూడు ద్విచక్ర వాహనాలు లభ్యమయ్యాయి. బాలసాని అజయ్ గతంలో ఇలాగే దొంగతనాల కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు. ఆదాయం సరిపోక బైక్‌ల చోరీకి పాల్పడుతున్నాడని, దొంగిలించిన బైక్‌లను అమ్మే ప్రయత్నంలో ఉండగా గురువారం పోలీసులు అతడిని పట్టుకుని మూడు బైక్‌లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారని ఏసీపీ తెలిపారు. బైక్ దొంగను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్‌ఐ శ్రావణ్‌కు ఏసీపీ రివార్డు అందజేశారు. ఈ సమావేశంలో సీఐ సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

సుల్తానాబాద్ , జనవరి 16: (ఆంధ్రజ్యోతి): ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామానికి చెందిన డోకే అజయ్ (20) అనే యువకుడు సుల్తానాబాద్ పట్టణంలోని అశోక్‌నగర్‌లోని తమ బంధువుల వద్దకు వచ్చాడు. తిరిగి మానకొండూరు మండలంలో ఉన్న మరికొందరు బంధువులను కలిసేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బుధవారం ఉదయం ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్ని మొదట కరీంనగర్, ఆ తర్వాత గురువారం ఉదయం ఎంజీఎం వరంగల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

# ధాన్యం చోరీ నిందితుల అరెస్ట్

- 40 క్వింటాళ్ల ధాన్యం, 40 వేల నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

గంభీరావుపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలంలో ఇటీవల ధాన్యం చోరీ చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు సీఐ శ్రీనివాస్‌గౌడ్ గురువారం తెలిపారు. వారి నుంచి 40 క్వింటాళ్ల ధాన్యం, 40 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌గౌడ్ వివరాలను వెల్లడించారు. మండలంలోని నర్మాల, మల్లారెడ్డిపేట గ్రామాల్లో ఇటీవల ఆరబెట్టిన 40 క్వింటాళ్ల ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. మల్లారెడ్డిపేట కమాన్ వద్ద పోలీసులు గురువారం సోదాలు నిర్వహిస్తుండగా, బీంగల్, ఘన్‌పూర్‌కు చెందిన రాజేశ్వర్, పర్శరాములు అనే వ్యక్తులు ధాన్యాన్ని వాహనాల్లో తీసుకెళుతూ పట్టుబడ్డారు. వీరిద్దరు ఈ ప్రాంతంలో రోజూ ఉల్లిగడ్డల వ్యాపారం చేస్తూ ఆరబెట్టిన ధాన్యాన్ని దొంగలించారు. దొంగలించిన ధాన్యాన్ని అమ్మేందుకు రెండు వ్యాన్లలో తరలిస్తుండగా, మల్లారెడ్డిపేట కమాన్ వద్ద పట్టుకున్నామని సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. 40 క్వింటాళ్ల ధాన్యం, 40 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

- వీర్నపల్లిలో ఒకరు..

వీర్నపల్లి మండలంలో ఇటీవల ధాన్యాన్ని దొంగిలించిన గంభీరావుపేట మండలం దమ్మన్నపేటకు చెందిన స్వామిని అరెస్ట్ చేశామని సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. స్వామి నుంచి 7 బస్తాల ధాన్యాన్ని, స్టాటర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించి, ధాన్యం చోరీ చేసిన నిందితులను పట్టుకున్న ఏఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డిని, కానిస్టేబుల్స్ శ్రీనాథ్, శ్రీనివాస్‌ను సీఐ శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఎస్‌ఐ శ్రీకాంత్ ఉన్నారు.

# ఆర్‌ఎంపీ, పీఎంపీ క్లినిక్‌ల తనిఖీ

- నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆసుపత్రులు సీజ్

ఎల్లారెడ్డిపేట జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలుచోట్ల ఆర్‌ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లు, మెడికల్ షాపుల్లో గురువారం అధికారులు దాడులు నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లిలోని పీఎంపీ క్లినిక్‌లు, మందుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోగులకు ఇంజక్షన్లు, స్టెరాయిడ్స్ కాలం చెల్లిన మందులను విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడ్డాయి. వాటిని స్వాధీనపరచుకొని గొల్లపల్లికి చెందిన పీఎంపీ కొండ అంజనేయులును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండల కేంద్రం లోని పీఎంపీ నాగరాజు అందుబాటులో లేకపోవడంతో క్లినిక్‌ను సీజ్ చేశారు. తహసీల్దార్ రామచంద్రం, సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్, మండల వైద్యాధికారి సారియా అంజుమ్ పాల్గొన్నారు.

- వీర్నపల్లి: మండల కేంద్రంతో పాటు గర్జన పల్లి, రంగరాపేట గ్రామాల్లో పోలీస్, రెవెన్యూ వైద్యా ధికారులు ఆర్‌ఎంపీ క్లినిక్‌లపై, మెడికల్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించని క్లినిక్, మెడికల్ షాపులు నిర్వహిస్తున్న ఆర్‌ఎంపీలు తాళాలు వేసి పరారయ్యారు. కొన్ని చోట్ల అధికారుల దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపుల్లో అమ్ము తున్న స్టెరాయిడ్స్ యాంటీబయోటిక్, ఫ్లూయిడ్స్‌ను అధికారులు సీజ్ చేశారు. మండల కేంద్రంలో ఆర్‌ఎంపీలు ఆసుపత్రి మాదిరిగా బెడ్‌లు వేసి వైద్యం అందిం చడంతో గదులకు సీజ్ చేసి తాళాలు వేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మణికంఠ క్లినిక్‌ను సీజ్ చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సరియా అంజూమ్ తెలిపారు.
- గంభీరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో మెడికల్ ఆర్‌ఎంపీ. పీఎంపీ క్లినిక్‌లపై రెవెన్యూ, ప్రభుత్వ వైద్యాధికారులు గురువారం రాత్రి ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. గంభీరావుపేటలో రెండు, దమ్మన్నపేటలో ఒకటి, లింగన్నపేటలో ఒకటి మెడికల్ క్లినిక్‌లపై సోదాలు చేసి మందులను పరిశీలించారు. తనిఖీల్లో తహసీల్దార్ భూపతి, ఎస్‌ఐ శ్రీకాంత్, వైద్యాధికారి వేణుగోపాల్ ఉన్నారు.



చందుర్తిలో మెడికల్ షాప్ తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాస్

- ఇల్లంతకుంట: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండలకేంద్రంలో నడుస్తున్న మూడు ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేసినట్లు వైద్యాధికారిణి శరణ్య తెలిపారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు గురువారం తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తనిఖీలలో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, తహసీల్దార్ ఫారూఖ్, ఎస్సై శ్రీకాంత్‌గౌడ్, వైద్యాధికారిణి జీవన జ్యోతి తదితరులు పాల్గొన్నారు.
- చందుర్తి: మండల కేంద్రంతో పాటు నర్సింగాపూర్, జోగాపూర్, కిష్టంపేట, రామన్నపేట, మల్యాల గ్రామాల్లోని ఆర్‌ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లతో పాటు మెడికల్ షాప్‌లపై వైద్య, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారుల బృందాలు గురువారం రాత్రి తని ఖీలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లు, మెడికల్ షాపుల సీజ్ చేశారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, మండల వైద్యాధికారి వేదాచారి, తహసీల్దార్ శ్రీనివాస్, చందు ర్తి, సిరిసిల్ల ఎస్సైలు అంజయ్య, కిరణ్ పాల్గొన్నారు.

## నేడు రుద్రవరంలో తెప్పల పోటీలు

● హాజరుకానున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలోని మిడ్‌మానేరు బ్యాక్ వాటర్‌లో నిర్వహించే తెప్పల పోటీలకు సర్వం సిద్ధం అయింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్స్య కార్మికులు ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే వేములవాడ పట్టణం, రుద్రవరం, అనుపురం, నాంపల్లి, చింతలఠాణ, పాత చీర్లవంచ, సంకెపల్లి, విలసాగర్ గ్రామాలకు చెందిన మత్స్య కార్మిక యువకులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు పాత రుద్రవరం గ్రామంలోని వాటర్ గ్రిడ్ సమీపంలో తెప్పల పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తారు.

## రూ.7,300 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7,300 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు ఏడుగురు రైతులు 71క్వింటాళ్ల విడి పత్తి, ఇద్దరు రైతులు మూడు క్వింటాళ్ల గోనె సంచుల్లో అమ్మకానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 7,300, కనిష్ఠ ధర 6,400 రూపాయలు చెల్లించి పత్తి కొనుగోలు చేశారు.

## జాతీయ పురస్కారానికి ఎంపిక


రవళి

వెల్గటూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన బావండ్లపెల్లి రవళి అనే యువతి జాతీయ పురస్కారానికి ఎంపి కయ్యారు. శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న విజయవాడలో జరిగే కార్యక్రమంలో రవళికి పురస్కారం అందించనున్నారు.

# అందని రక్షిత నీరు

● మిషన్ భగీరథ మోటార్లకు తరచూ మరమ్మతులు
● గ్రామాల్లో ఇబ్బందులు
● సరిపడా తాగు నీరందక తప్పని తిప్పలు



పట్టణంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

మెట్‌పల్లిటౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్య నిత్యం వెంటాడుతూనే ఉంది. జగిత్యాల జిల్లాలోని ప్రతీ పల్లెకు తాగు నీరందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టింది. జగిత్యాల జిల్లా అంతటికి తాగు నీరు అందించేందుకు ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామ శివారులో బీఆర్ఎస్ ప్రభుత్వం వాటర్ గ్రీడ్ నిర్మాణం చేపట్టింది. ఇంతవరకు బాగానే ఉన్నా నీరు అందించడంలో అధికార యంత్రంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

గతంలో కూడ భగీరథ నీరు సక్రమంగా రాగ ప్రజలు ఇబ్బందులు ఎదురయ్యాయి. నిటీ సరఫరా సక్రమంగా లేక పలుమార్లు ప్రజలు ఆందోళనలు కూడా చేసిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు సమస్య పరిష్కరిస్తున్నా మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉంది. డబ్బ నుంచి వివిధ గ్రామాలకు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ప్రధాన పైప్ లైన్‌లు నిత్యం పగలడంతో ఈ సమస్య ఎదురవుతోంది. ఇలా వాటర్ గ్రీడ్ నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మక్కపేట వద్ద రెండు చోట్ల పైపులు పలుమార్లు పగిలి ఇబ్బందులు ఎదురయ్యాయి. అదే విధంగా మెట్‌పల్లి పట్టణ శివారులోని వెంకట్రావ్‌పేట గ్రామం వద్ద రెండు చోట్ల నిత్యం మెయిన్ పైపులు పగులుతూనే ఉన్నాయి.

### జిల్లా అంతటికి తాగు నీరు

డబ్బాలో నిర్మించిన వాటర్ గ్రిడ్ నుంచి జిల్లా అంతటికి తాగునీటి సరఫరా అవుతుంది. ఇందులో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీలతో పాటు జిల్లాలోని 343 గ్రామాల ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటిని అందిస్తున్నారు. ఇక్కడ చిన్న మరమ్మతు ఏర్పడినా జిల్లా అంతటికి తాగు నీరు అందడం ఇబ్బందిగా మారుతుంది. ప్రస్తుతానికి పాత మంచి నీటి పథకాల్లో నీరు అందుబాటులో ఉండటంతో సరఫరాకు ఇబ్బంది లేదు. వేసవి సమీపిస్తున్నందున్న భగీరథ నీరు రాకపోతే కష్టాలు తప్పవని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి తాగునీటి కష్టాలు లేకుండా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



మెట్‌పల్లిలోని పంప్‌హౌస్

ప్రారంభంలోనే పైపులు పగలడంతో అన్ని గ్రామాలకు నీటి సరఫరా మూడు రోజుల పాటు నిలిచిపోయిన సందర్భలున్నాయి. కోట్ల నిధులతో నిర్మించిన ప్రాజెక్ట్ నాణ్యతా లోపం కారణంగా మరమ్మతులు గురవుతుండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మరమ్మతుల్లో జాప్యం

డబ్బ వాటర్ గ్రిడ్ వద్ద ఏర్పాటు చేసిన మూడు పంపు మోటార్లు కొన్ని రోజులుగా మరమ్మతులకు నోచుకోవడంతో తాగు నీరు సరఫరా కావడం లేదు. ఒక్కో పంపు మోటారు 403 హెచ్‌పి సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇందులో మూడు చెడిపోగా ప్రస్తుతం రెండు మోటార్లు మాత్రమే రన్నింగ్‌లో ఉన్నాయి. ప్రతీ రోజు జిల్లా అంతటికీ 90 ఎంఎల్‌డి(మిలియన్ లీటర్స్ పర్ డే) నీరు అవసరం ఉండగా ప్రస్తుతం 65 ఎంఎల్‌డి నీరు మాత్రమే సప్లై చేస్తున్నారు. దీంతో ప్రజలకు సరిపడా తాగు నీరు అందడం లేదు. కాగ చెడిపోయిన పంపులను మరమ్మతుల నిమిత్తం హైదారాబాద్‌కు తరలంచారు. ఇందులో ఒక పంపు మోటారు రిపేర్ పూర్తి అయ్యిందని రెండు రోజుల్లో బిగించనున్నట్లు అధికారులు తెలిపారు.


డబ్బ గ్రామ శివారులో వాటర్ గ్రిడ్

## రేపు నవోదయ ప్రవేశపరీక్ష

● ఉమ్మడి జిల్లాలో 34 కేంద్రాలు ఏర్పాటు
● హాజరు కానున్న 6,806 మంది విద్యార్థులు

చొప్పదండి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి శనివారం నిర్వహించే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. నవోదయ విద్యాలయంలో ప్రవేశపరీక్ష నిర్వహణపై గురువారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. 6,806 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో కరీంనగర్ జిల్లాలో 2,105 మంది విద్యార్థులు, జగిత్యాల జిల్లాలో 2,229 మంది, పెద్దపల్లి జిల్లాలో 1,028 మంది, సిరిసిల్ల జిల్లాలో 954 మంది, సిద్దిపేట జిల్లాలో 264 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 115 మంది, హనుమకొండ జిల్లాలో 111 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఈవో అశోక్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల వైద్య ఖర్చులపై ఉత్తర్వులు

జగిత్యాల అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రభుత్వం నుంచి వైద్య ఖర్చులు పొందడానికి వివరణాత్మక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని పెన్షనర్స్ అసోసిషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్లు ఆరోగ్య బీమా తీసుకుని వైద్య ఖర్చులను ఆ సంస్థ నుంచి పొంది తిరిగి ప్రభుత్వం నుంచి మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ పొందవచ్చునా అనే దానిపై స్పష్టత కోసం తమ అసోసియేషన్ సమర్పించిన వినతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టత ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు ఆరోగ్య బీమా తీసుకుంటే ఆ సంస్థ నుంచి డబ్బులు పొంది ప్రభుత్వం నుంచి తిరిగి రీయింబర్స్‌మెంట్ పొందవచ్చునని, అయితే మొత్తం అయిన ఖర్చులు మించకూడదన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం కరీంనగర్ వారిచే ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బి, బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణకు ఉమ్మడి జిల్లాకు చెందిన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ డైరెక్టర్ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 20నుంచి ఫిబ్రవరి9 వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా50వేల రూపాయలలోపు, పట్టణాల్లో 2లక్షల రూపాయలలోపు ఉండాలన్నారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్ 080-2268686లో లేదా బీసీ స్టడీసర్కిల్, కరీంనగర్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# రమణీయం రామలింగేశ్వరుడి రథోత్సవం

● రథం లాగడానికి పోటీపడిన భక్తులు ● తలపై గండదీపంతో ప్రదక్షిణలు


స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగమరెడ్డిపల్లె గ్రామంలో రామలింగేశ్వరుడి రథోత్సవం రమణీయంగా జరిగింది. గ్రామంలోని రామలింగేశ్వర స్వామి మహోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం నిర్వహించారు. ఆలయం చుట్టూ రథం తిరగడం ఆనవాయితీ కాగా రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. తలపై గండదీపం పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్కింగ్ దూరంగా ఏర్పాటు చేయడంపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు.

### దర్శించుకున్న ప్రముఖులు

రామలింగేశ్వర స్వామి ఉత్సవాలల్లో భాగంగా జరిగిన రథోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొని మొక్కులు తీర్చుకోగా, ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్యమహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు రాఘవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహ్మారెడ్డి నాయకులు వినయ్‌కుమార్, పసుల వెంకటి, ఉడుతల వెంకన్న, కేవీఎన్‌రెడ్డి, తూముకుంట శ్రీలత, తూముకుంట రాజేందర్‌రెడ్డి దర్శించుకున్నారు.


రథం లాగుతున్న భక్తులు

## స్టడీ టూర్‌కు గొల్లపల్లి ఏఎంసీ పాలకవర్గం


స్టడీ టూర్‌కు బయలుదేరుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు

గొల్లపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం స్టడీ టూర్‌కు బయలు దేరారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డితో పాటు మార్కెట్ డైరెక్టర్లు, కార్యాలయం సిబ్బంది స్టడీ టూర్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో మార్కెట్ కార్యదర్శి ఫైజొద్దీన్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. తిరుపతి, ఖమ్మంతో పాటు తమిళనాడులోని మరో పెద్ద వ్యవసాయ మార్కెట్ యార్డులను సందర్శించేందుకు వెళ్తున్నట్లు చైర్మన్ సంతోష్ తెలిపారు. ఆయా మార్కెట్ యార్డుల్లో రైతులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను, మార్కెట్ యార్డుల నిర్వహణ, రైతుల సంక్షేమం, వారి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

### ట్రైనీ ఐపీఎస్ వసుంధరయాదవ్


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ట్రైనీ ఐపీఎస్

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ట్రైనీ ఐపీఎస్ వసుంధరయాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్ ఐదు జిల్లాల కరీంనగర్ జోన్‌స్థాయి పోలీసు జట్ల ఎంపిక పోటీలను మహిళలు, పురుషుల విభాగాల్లో నిర్వహించారు. ఈ పోటీలకు జోన్‌లోని ఐదు జిల్లాల నుంచి 400మంది క్రీడాకారులు హాజరయ్యారు. కబడ్డీ క్రీడాకారులను ఆమె పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో కరీంనగర్ జోన్ జట్లు విజయ కేతనం ఎగుర వేయాలన్నారు. కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి పోలీసు క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏసీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగులకు క్రీడలు ఆటవిడుపుగా పనిచేస్తాయన్నారు. అనంతరం క్రీడాకారులకు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్ తదితర క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల నిర్వహణలో ఆర్ఐలు కుమారస్వామి, జానీమియ, సీఐ సంతోష్, ఆర్ఎస్ఐలు రాజు, మహేశ్, లేక్ పీఎస్ రాజు, డీవైఎస్‌వో శ్రీనివాస్, వివిధ జిల్లాల క్రీడా సంఘాల ప్రధాన కార్యదర్శులు మహేందర్‌రావు, గిన్నె లక్ష్మన్, మల్లేశ్, ప్రతినిధులు సిహెచ్ సంపత్‌రావు, వి సూర్యప్రకాశ్, కట్ట సంతోష్ పాల్గొన్నారు.


కబడ్డీ ఆడుతున్న పోలీసు క్రీడాకారులు

# రాజన్నకు భక్తుల మొక్కులు


వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులు


కొండగట్టులో కుటుంబ సభ్యులతో నటి అనిత

వేములవాడ కల్చరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారికి గురువారం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని వరుస సెలవుల నేపథ్యంలో గురువారం రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి మరింత పెరిగింది. భక్తులు తెల్లవారుజామునే ఆలయ కల్యాణకట్టలతో తలనీలాలు సమర్పించుకుని, ధర్మగుండంలో పవిత్ర స్నానాలను ఆచరించారు. క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు పార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ అమ్మవారికి పట్నం వేసి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### అంజన్న సన్నిధిలో బుల్లితెర నటి

మల్యాల: కొండగట్టు అంజనేయస్వామిని గురువారం బుల్లితెర నటి కోమాకుల అనిత దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. నా పేరు మీనాక్షి, మనసిచ్చి చూడు, ముత్యాల ముగ్గు సీరియల్‌లలో నటించినట్లు ఈ సందర్భంగా అనిత తెలిపారు. వీటితో పాటు ప్రస్తుతం గుండమ్మ గారి కథ సీరియల్‌లో విలన్‌గా కూడా కనిపిస్తున్నానని అన్నారు. ఆలయ అధికారులు వారి వెంట ఉన్నారు

### వైభవంగా తిరుపావడోత్సవం

కోరుట్ల: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో గురువారం వైభవంగా తిరుపావడోత్సవం నిర్వహించారు. దేవాలయంలో వేదపండితుడు బీర్నంది నర్సింహాచారి మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. పులిహోర ప్రసాదంతో ప్రత్యేక పూజలు జరిపారు. ఈవో విక్రం, సిబ్బంది, ఆండాల్ గోష్టి సభ్యులు పాల్గొన్నారు.


కోరుట్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నపూజ


పూజలో పాల్గొన్న భక్తులు

## ఎస్‌యూలో అంతర్గత బదిలీలు

గణేశ్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శాత వాహన విశ్వవిద్యాలయంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులను అంతర్గత బదిలీలు చేస్తూ వీసీ యు ఉమేష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న డాక్టర్ హరికాంత్‌ను వీసీకి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా నియా మకం చేశారు. ఉర్దూ విభాగంలో పనిచేస్తున్న హుమేరా తస్లీమ్‌ను శాతవాహన ఎస్టేట్ ఆఫీసర్‌గా, డాక్టర్ మహమ్మద్ జాఫర్‌ను డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌కి డైరెక్టర్‌గా, డాక్టర్ అబ్రారుల్ బకీని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా, డాక్టర్ మనోహర్‌ను చీఫ్ వార్డెన్‌గా, మేనేజ్‌మెంట్ విభాగానికి బీఓఎస్‌గా, డాక్టర్ సరసిజను అకా డమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా, చైర్మన్ బీవోఎస్ కెమిస్ట్రీగా నియమించారు. డాక్టర్ శ్రీరంగ ప్రసాద్‌ను బిజినెస్ మేనేజ్‌మెంట్ శాఖ అధిపతిగా, డాక్టర్ శ్రీవాణిని, ఎకనామిక్స్ శాఖ అధిపతిగా, విజయ ప్రకాష్‌ను ప్రజా సంబం ధాల అధికారిగా, ఇన్‌చార్జి ఆంగ్లశాఖాధిపతిగా నియమించారు. డాక్టర్ జోసెఫ్ రాజును ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌చార్జి శాఖ అధిపతి గా, డాక్టర్ ప్రసాద్‌ను మ్యాథమెటిక్స్ ఇన్‌చార్జి శాఖ అధిపతిగా, డాక్టర్ ఎస్ కిరణ్‌ను వృక్షశాస్త్ర అధిపతిగా, డాక్టర్ అర్జున్‌ను కంప్యూటర్ సైన్స్ శాఖ అధిపతిగా నియామకం చేశారు. డాక్టర్ తిరుపతిని కోఆర్డినేటర్ కాన్ఫిడెన్షియల్ సెక్షన్ విభాగంలో, డాక్టర్ మనోజ్ కుమార్‌ను యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా నియామక పత్రాలు అందించారు. అధ్యాపకేతర సిబ్బంది సంతోష్ కుమా ర్‌ను వీసీ వ్యక్తిగత కార్యదర్శిగా, మారుతిని వీసీ వ్యక్తిగత సహాయకులుగా, శ్రీకాంత్‌ను రిజిస్ట్రార్ వ్యక్తిగత సహాయకులుగా నియామకం చేశారు. నూతనంగా నియామకమైన సంచాలకులు, విభాగాధిపతులు విశ్వవిద్యాలయ ఉపకులపతికి, రిజిస్ట్రార్‌కు ధన్యవాదాలు తెలిపారు.


డాక్టర్ హరికాంత్‌కు ఓఎస్డీగా నియామక పత్రం అందిస్తున్న ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్

## రెండు ఇసుక రీచుల నుంచి ఉచితంగా సరఫరా..

**- తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి**



**ఆంధ్రజ్యోతి :** సుల్తానాబాద్ మండలంలో ఎన్నిచోట్ల ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేశారు?

**తహసీల్దార్ :** నీరుకుళ్ల, గట్టేపల్లి గ్రామాల్లోని మానేరు వాగుల్లో రెండు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశాం. సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు ఇక్కడ నుంచి ఇసును ఉచితంగా తీసుకువెళ్లవచ్చు.

**ఆంధ్రజ్యోతి :** ఇసుక రీచ్‌ల నుంచి ఎక్కడెక్కడికి రవాణా చేస్తారు?

**తహసీల్దార్ :** పెద్దపల్లి నియోజకవర్గం వారితో పాటు జిల్లా పరిధిలోని ఎవరైనా ఇక్కడ నుంచి ఇసుకను పొందవచ్చు. అక్రమంగా డంప్‌లు ఏర్పాటు చేయరాదు.

**ఆంధ్రజ్యోతి :** ఏయే రోజుల్లో ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉంటాయి.

**తహసీల్దార్ :** పని దినాల్లో మాత్రమే ఇసుక పొందవచ్చు. సెలవు దినాల్లో రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయబడతాయి.

- సుల్తానాబాద్ (ఆంధ్రజ్యోతి)

## న్యూస్ బాక్స్

### చిన్నారులకు క్రికెట్ పోటీలు

పెద్దపల్లి రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హన్మంతునిపేటలో కాంగ్రెస్ నాయకుడు గన్నమనేని తిరుపతిరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అండర్ 13 చిన్నారులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతిగా రూ.2016, రెండవ బహుమతిగా రూ.1016 టీం సభ్యులకు తిరుపతిరావు అందించారు.

### షీల్డ్ అందజేత

రామగిరి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీ కాలనీ రాణిరుద్రమాదేవి క్రీడా ప్రాంగణంలో గురువారం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో బోయిన్‌పేట్ జట్టుకు చెందిన భూమయ్యకు మ్యాన్‌ఆఫ్ దిమ్యాచ్ షీల్డ్‌ను రామగిరి ఏఎస్సై వినోద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు సంఘం సమావేశం

సుల్తానాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణ మున్నూరు కాపు సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు గాజుల రాజమల్లు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, భవన నిర్మాణానికి కార్యాచరణ రూపొందించామన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. అధ్యక్షుడు బిరుదు క్రిష్ణ, అల్లం సత్యనారాయణ, శ్రీగిరి శ్రీనివాస్, గాజుల అంజయ్య, వీర లక్ష్మణ్, సాం బయ్య, సత్తన్న, తిరుపతి, అరుణ్ పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం

కోల్‌సిటీటౌన్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రామగుండం 14వ డివిజన్ పరిధి చైతన్యపురికాలనీకి చెందిన తప్పెట్ల సౌజన్య అనే నిరుపేద విద్యార్థి కుటుంబానికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం 50 కిలోల బియ్యం, రూ.7వేలు అందించారు. సౌజన్య తల్లి కమల ఇటీవల మరణించగా పెద్దకర్మకు బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు.

# పేదలకు అందుబాటులో సర్కారు వైద్యం

**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు - అధికారుల చొరవతో పరిష్కారమైన సమస్యలు - పెరుగుతున్న రోగుల సంఖ్య**



రోగులతో కిటకిటలాడుతున్న జిల్లా ఆసుపత్రి



ఐసీయూ వార్డులో చికిత్స పొందుతున్న రోగులు

పెద్దపల్లిటౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలందుతున్నాయి. ఆసుపత్రి నిర్వహణపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రెగ్యులర్‌గా సమీక్షలు నిర్వహిస్తూ లోపాలను చక్కదిద్దుతున్నారు. ఆసుపత్రిలో దాదాపు అన్ని విభాగాల వైద్యులు, పూర్తి స్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండడంతో రోజురోజుకు చికిత్స కోసం వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోంది. కలెక్టర్ కోయ శ్రీహర్ష వారానికి మూడుసార్లు ఆస్పత్రిని తనిఖీ చేసి సమీక్షలు నిర్వహించారు. ఆస్పత్రిలో ఉన్న లోపాలను చక్కదిద్దడం మొదలుపెట్టారు. వివిధ రకాల పరీక్షలు, శస్త్రచికిత్సలు అందుబాటులో ఉండడంతో రోగుల సంఖ్య పెరుతూ వస్తోంది.

### రెగ్యులర్‌గా సమీక్షలు..

గతంలో జిల్లా ఆస్పత్రిలో 30 మంది డాక్టర్లు, స్టాఫ్ నర్స్‌లు 50 మంది, పారిశుధ్య కార్మికులు 83 మంది ఉండేవారు. అప్పట్లో జ్వరం, జలుబు దగ్గు తదితర చిన్నచిన్న వైద్య సేవలు అందించేవారు. లేదంటే కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాలని సూచించేవారు. మందులు అందుబాటులో లేక బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉండేది. పారిశుధ్యం అంతంత మాత్రంగానే ఉండేది. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆస్పత్రిని చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టారు. పారిశుధ్యం మొదలు శస్త్రచికిత్సల వరకు వివిధ అంశాలపై రెగ్యులర్‌గా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సైకియాట్రిస్ట్ మినహా వివిధ విభాగాలకు చెందిన 50 మంది డాక్టర్లతో 66 రకాల పరీక్షలు, స్కానింగ్ పెద్దపల్లి ప్రభుత్వాస్పత్రిలో అందుబాటులోకి వచ్చాయి. చాలా వరకు మందులు అందుబాటులో ఉంచారు. ఒకవేళ ఏవైనా మందులు లేకుంటే బైఅండ్ సప్లై కింద కొనిస్తున్నారు.

### వైద్య సేవలపై ఆరా..

ఆస్పత్రిలో అందుతున్న సేవలపై రోగులను ఆరా తీస్తుండడంతో వైద్యులు, సిబ్బందిలో జవాబుదారీ తనం పెరిగింది. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ సెంటర్, కంటి శస్త్రచికిత్స విభాగం, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఈఎన్‌టీ, డెంటల్ విభాగంలో వైద్యనిపుణులు, అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. జనరల్ వార్డులతో పాటు ఐసీయూ వార్డు, చిన్నపిల్లల వార్డు, కంటి వార్డు, ఎముకల వార్డు కూడా ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులోకి వచ్చాయి.

అలాగే మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలోనూ వేలాది మంది ఔట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారు. గత నెలలో 192 ప్రసవాలను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. అలాగే 55 ఆర్థో సర్జరీలు చేయగా, 33 జనరల్, 113 కంటి ఆపరేషన్లు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో గతంలో కంటే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని రోగులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## క్లిష్టమైన ఆపరేషన్లూ విజయవంతం..

కళ్యాణ్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రామగుండంలో సింగరేణి మెడికల్ కళాశాల ప్రారంభమైన తరువాత రామగుండంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయి. క్లిష్టమైన శస్త్ర చికిత్సలను వైద్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. దీంతో రోగులకు గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సేవలను వినియోగించుకుంటున్నారు. ఆసుపత్రికి గతంలో 300 నుంచి 400 ఉన్న ఓపీ 1500వరకు పెరిగింది. కీళ్ల మార్పిడి, దంతాల అమరిక, ల్యాప్రో స్కోపి ద్వారా చికిత్సలు, క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహిస్తుండడంతో చాలా మంది కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవల కోసం వస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం జనరల్ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో లభిస్తోంది. చాలా ఆపరేషన్లను ఇక్కడనే వైద్యులు విజయవంతంగా చేస్తున్నారు. ఏడాదిలోనే సుమారు 10 క్లిష్టమైన ఆపరేషన్లను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. దీంతో పాటు జూనియర్ డాక్టర్లకు ఆపరేషన్లపై అవగాహన కల్పిస్తూ క్లాసులను బోధిస్తున్నారు.

### దంతాలకు అరుదైన చికిత్స..

గత ఏడాది జూలైలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముగ్గురికి దవడ ఎముకలు విరిగడంతో వారికి ప్లేట్లు, స్క్రూలను బిగించి దంతాలను యథా స్థితికి తీసుకువచ్చారు. కుందనపల్లి వద్ద శ్రీనివాస్, రాము అనే యువకులు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఇద్దరికి దవడ ఎముకలు విరిగిపోవడంతో వారికి సర్జరీ నిర్వహించారు. ఇదే ఆపరేషన్ కార్పొరేట్ ఆసుపత్రిలో చేయిస్తే రూ.4లక్షల నుంచి రూ.5లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో బాధితుడి శ్రీనివాస్‌తో పాటు రాము ఇక్కడే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారు. గోదావరిఖనికి చెందిన జంగు సంజయ్ కుటుంబ గొడవలతో ముఖంపై తీవ్రగాయాలు కాగా మెరుగైన దంత చికిత్స నిర్వహించారు. ముఖంపై ఉన్న ఎడమఆర్బిటాల్ ఫ్లోర్, ఎడమ జైకోమెటిక్ అండ్ మెక్సిల్లరీకి ఉన్న పగుళ్లను రిడక్షన్ చేసి ఎంఎంఎఫ్ కఠినమైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. ప్రొఫెసర్లు సుమలత, శ్రావణ్‌తేజ్ ముగ్గురికి క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతం చేశారు.

### కీళ్ల మార్పిడి విజయవంతం..

ఒకప్పుడు కార్పొరేట్ ఆసుపత్రుల్లోనే కీళ్ల మార్పిడిని చేసేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మిషనరీలు అందుబాటులోకి రావడంతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కీలకమైన కీళ్ల మార్పిడిని కూడా చేపట్టారు. గోదావరిఖని సంజయ్‌నగర్‌కు చెందిన ఆర్ లింగమ్మకు ఆగస్టు 13న మోకాళ్ల శస్త్ర చికిత్స నిర్వహించి ఆమెను మామూలుగా నడిచే విధంగా చికిత్స చేశారు. ఆర్థో ప్రొఫెసర్ రాజు నేతృత్వంలో ఆమెకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు.

### ల్యాప్రోస్కోపిక్ కేసులూ..

జనరల్ ఆసుపత్రిలో మొట్ట మొదటిసారిగా ల్యాప్రోస్కోపి శస్త్ర చికిత్సలను ప్రారంభించారు. గోదావరిఖనికి చెందిన యశ్వంత్ అనే బాలుడు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండగా కడుపులో గడ్డలను గుర్తించిన ప్రొఫెసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలుడికి ల్యాప్రోస్కోపి ద్వారా గడ్డలను వెలికి తీశారు. గురువారం రమేష్ అనే వ్యక్తికి కూడా గాల్‌బ్లాడర్‌లో రాళ్లు ఉండడంతో దామెర అనీల్‌కుమార్ నేతృత్వంలో గాల్ బ్లాడర్‌లోని రాళ్లను తొలగించారు.



కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేస్తున్న ఖని వైద్యులు

### ప్రమాదంలో కాలు విరిగింది..

**- రాములు, పెద్దపల్లి**



ప్రమాదంలో కాలు విరిగింది. ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే పైసలు ఎక్కువ అడిగారు. దాంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాను. ఇక్కడ ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా డాక్టర్లు ఆపరేషన్ చేశారు. ఇప్పుడు నా ఆరోగ్యం బాగుంది. మరికొద్ది రోజుల్లో డిశ్చార్జి చేస్తానన్నారు.

### నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నాం..

**- శ్రీధర్, డీసీహెచ్ఎస్**



ప్రభుత్వాసుపత్రిలో నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయి. లేకుంటే బైఅండ్ సప్లై కింద కొనుగోలు చేసి రోగులకు అందిస్తున్నాం. అన్ని రకాల చికిత్సలు చేస్తున్నాం. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

### మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకవస్తాం..

**హిమబిందు, సింగరేణి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్**



గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. క్లిష్టమైన ఆపరేషన్లను ఇక్కడనే నిర్వహిస్తున్నారు. బోధన ఆసుపత్రి వచ్చిన తరువాత సిబ్బంది పెరగడంతో ఆపరేషన్లను కూడా త్వరగా నిర్వహిస్తున్నాం. కీళ్ల మార్పిడి, ల్యాప్రోస్కోపి, విరిగిన దంతాల అమరిక వంటి ఆపరేషన్లను ఇప్పటి వరకు విజయవంతం చేశాం. కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలను పెంచేందుకు నూతనంగా ఆపరేషన్ థియేటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాం.

## స్యాండ్ ట్యాక్సీకి తాత్కాలిక విరామం

(5వ పేజీ తరువాయి)

ఈ ఇసుక పాలసీని అమలు చేశారు. జిల్లాలో ఈ పాలసీకి అందరూ అలవాటుపడి ఆన్‌లైన్ ద్వారానే ఇసుక కోసం బుకింగ్ చేసుకుంటున్నారు.

● **అధికార, ప్రతిపక్ష నేతల గగ్గోలు..**

రెండు సంవత్సరాల క్రితం టీఎస్ఎండీసీ ఇసుక క్వారీలను ఓపెన్ చేయడంతో పాలసీ అంతంత మాత్రంగానే అమలు జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో మాత్రం 'స్యాండ్ ట్యాక్సీ మాకొద్దు.. ఉచితంగానే ఇసుకను సరఫరా చేయాలి.. ఎలాంటి ఆంక్షలు గానీ, కేసులు గానీ విధించవద్దు..' అని ఎమ్మెల్యే విజయరమణారావు అధికారులను కోరారు. ఆ మేరకు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని ఇసుక ట్రాక్టర్ల యజమానులు అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులను ఆహ్వానించి ఒప్పించారు. కానీ మంథని, రామగుండం నియోజకవర్గం స్యాండ్ టాక్సీ అమలవుతున్నది. అయితే ఓకే జిల్లాలో ఇసుక పాలసీపై రెండు విధానాలు అమలులో ఉండటం వల్ల మంథని, రామగుండం నియోజకవర్గం స్యాండ్ టాక్సీ విధానం ఎందుకు అమలు చేస్తున్నారని అధికార పార్టీ నాయకులతో పాటు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు సైతం అధికారుల తీరుపై గగ్గోలు పెట్టారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో కూడా స్యాండ్ టాక్సీ అమలుచేసేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేశారు. కానీ ఎమ్మెల్యే ఒప్పుకోకపోవడంతో మంథని, రామగుండం నియోజకవర్గాల్లో కూడా స్యాండ్ ట్యాక్సీకి విరామం ప్రకటించారు. మానేరు నదిపై సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం మండలం ముత్తారం, అడవిసోమన్‌పల్లి, మంథని మండలం విలోచవరం, గోదావరి నదిపై అంతర్గాం మండలం గోలివాడలో ఆరు ఇసుక రీచులను గుర్తించారు. ఈ రీచ్‌ల నుంచి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వానికి ఎలాంటి సీనరేజీ పన్నులు గానీ, ఇతర ఇతర పన్నులు చెల్లించకుండానే నిర్ణీత రవాణా చార్జీలు ట్రాక్టర్ల యజమానులకు చెల్లిస్తే ఇసుక సరఫరా చేస్తామని కలెక్టర్ ప్రకటించారు.

ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతానికి సరఫరా చేసేందుకు 1400 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. సుల్తానాబాద్‌లో 1000, జూలపల్లిలో 1700, ఓదెలలో 1150, శ్రీరాంపూర్‌లో 1100, పాలకుర్తిలో 2500, అంతర్గాంలో 1000, రామగుండంలో 2600, మంథని 1500, ధర్మారంలో 2300, కమాన్‌పూర్‌లో 2200, రామగిరిలో 2200 రూపాయలకు మాత్రమే విక్రయించాలని ధరలు నిర్ణయించారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నంబర్లకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు ఫిర్యాదు చేస్తే సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేస్తామని, మొదటిసారి రూ.25వేలు, రెండవసారి రూ.50వేలు జరిమానా విధిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6ఇసుక రీచ్‌ల నుంచి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అధికారులు చెబుతున్నారు.

### సుల్తానాబాద్ పట్టణాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

సుల్తానాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలుచేయనున్నట్లు ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామమైన పూసాలలో ముప్పై లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లుతో కలిసి ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో రూ.15కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అవినీతికి తావు లేకుండా ఈ పనులు జరుగుతున్నాయని మరో ఆరు మాసాలలో ఈ పనులు పూర్తవుతాయన్నారు. ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి తదితరులు ఘనంగా సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్యగౌడ్, సిద్ధ తిరుపతి, కరుణాకర్, రాజయ్య, గాదాసు రవి తదితరులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, రాజేందర్, రాజలింగం, ఎండీ అమీనొద్దిన్, టీకే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### వాసవి క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం

ధర్మారం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : వాసవి క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా మల్యాల శ్రీనివాస్, ప్రధా నకార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్, కోశాధికారిగా గుంత సతీష్, ముఖ్య సలహాదారులుగా ఎలగందుల అశోక్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్వర్యంలో బ్రిలియంట్ మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ వైస్‌ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ, వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్‌ప్రెసిడెంట్ సిరిపురం రాజేష్, జిల్లా గవర్నర్ ఇల్లందుల కిశోర్, ధర్మారం వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు జిడిగె కిషన్, మల్యాల శివ, ఈగం ప్రసాద్, గుంత భాస్కర్, గుంత కృష్ణ, కటకం రాజశ్రీనివాస్, సముద్రాల రమేష్, కొమురవెల్లి నాగరాజు, ఫైడా శ్రీనివాస్, జొన్నల వంశీ, మల్యాల సత్యనారాయణ, గడ్డం రాజు, మాదూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట్ పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్



సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

రామగిరి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రామగిరి మండలం బేగంపేట్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ముగ్గురు వైద్య సిబ్బందిపై సస్పెండ్ వేటు పడగా, వైద్య అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే ఉదయం 11.45 గంటలకు బేగంపేట్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో పర్యటించి సిబ్బంది గురించి ఆరా తీశారు. అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది గత కొన్ని రోజులుగా అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతున్నట్లు గమనించారు. గతంలో పలుమార్లు సదరు సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ కలెక్టర్ సస్పెండ్ చేశారు. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ స్టాఫ్ ఉమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ పుష్పవతి. ఎం.పీ. హెచ్.ఈ.ఓ.ఏ సీతారామయ్యలను సస్పెండ్ చేసినట్లు పేర్కొ న్నారు. అదేవిధంగా వైద్య అధికారి డాక్టర్ జె. ప్రదీప్ కుమార్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

### స్థలం కేటాయించాలి

పెద్దపల్లి రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల స్మారక స్థూపంకు స్థలం కేటాయించాలని స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలసాని వెంకటేశం కలెక్టర్ శ్రీకోయ హర్షను కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 25సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ అనుమతితో మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుల స్మారకార్థం స్థూపం ఏర్పాటుచేయించారని తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లిలో బస్ డిపో ఏర్పాటు క్రమంలో పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని భవనాలు ఖాళీ చేయిస్తున్న క్రమంలో అదే ఆవరణలో వున్న స్వాతంత్ర్య సమరయోధుల స్మారక స్థూపంను పెద్దపల్లిలో ఏదేని సురక్షిత ప్రాంతంలో ఏర్పాటుచేయించి దేశ భక్తుల చరిత్రను కాపాడాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినట్లు బాలసాని వెంకటేశం పేర్కొన్నారు.

## ఇదులాపూర్ చేరిన ఎస్సారెస్పీ నీరు



ఎస్సారెస్పీ కాల్వలో నీటిని పరిశీలిస్తున్న సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఎస్సారెస్పీ ప్రాజెక్టు చివరి ఆయకట్టు ప్రాంతమైన ఇదులాపూర్‌కు ఎస్సారెస్పీ కాల్వనీరు చేరడంతో గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఇదిలాపూర్ గ్రామంలోని ఎస్సారెస్పీ కాలువలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని డి83 పరిధిలో ఎస్సారెస్పీ కాలువలు ఉన్న కింద ప్రాంతాలకు సాగునీరు రాక రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఎస్సారెస్పీ కాల్వల్లో చెత్త తొలగించి పూడిక తీయించడం వలన కాలువలు శుభ్రంగా తయారయ్యాయని అన్నారు. దీంతో మండలానికి చివరి గ్రామమైన ఇదిలాపూర్‌కు ఎస్సారెస్పీ సాగునీరు చేరిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావుకు రైతుల ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైతులు గొర్ల దేవేందర్, నేదునూరి అఖిలేష్, తాల్లపెల్లి మొగిలి, మోహన్‌రెడ్డి, ఆరకటి సదానందం, జక్కుల కొమురయ్య, నూనె రాజు, కోటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పరామర్శ

ఎలిగేడు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన శతాధిక వృద్ధుడు అర్షనపల్లి నర్సింగరావు మృతిచెందగా గురువారం ఎమ్మెల్యే విజయరమణారావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు తాటిపల్లి రమేష్‌బాబు, కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, అర్షనపల్లి వెంటశ్వర్‌రావు, నరహరి సుధాకర్‌రెడ్డి, కాసార్ల మహేందర్, కొండ తిరుపతిగౌడ్, బాలసాని పర్శంగౌడ్, పోల్సాని పుల్లారావు, పడాల పర్శరాంగౌడ్ పాల్గొన్నారు.

### 21న సన్నాహక సదస్సు

సుల్తానాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మాదిగ, మాదిగ ఉపకులాల సన్నాహక సదస్సును ఈనెల 21న పెద్దపల్లిలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకుడు గుండా థామస్‌మాదిగ తెలిపారు. గురువారం సుల్తానాబాద్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాప్రదర్శన సభను విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 21న పెద్దపల్లిలో నిర్వహించే సమావేశానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కనకం శంకర్, ఉపాధ్యక్షులు అట్లూరి గంగారం, ఎనగందుల నాంపలి, సంకనపల్లి లక్ష్మణ్, ప్రవీణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బహుమతులు అందజేత

జూలపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మానుమండ్ల లింగయ్య స్మారకార్థం ఏర్పాటుచేసిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుల పెద్దలు బహుమతులను అందజేశారు. పెద్దాపూర్ అనుబంధ కుర్మపల్లిలో కల్లెపెల్లి నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.




### కలెక్టర్‌ను కలిసిన జీఎం

రామగిరి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్షను, షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పెంచికలపేట్‌లో శనివారం ఏర్పాటు చేయనున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య ప్రకటనలో పేర్కొన్నారు. వకీల్‌పల్లె గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రేమేడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. వీకేపీ ప్రాజెక్టు ప్రభావిత గ్రామమైన పెంచికల్‌పేట్ ప్రజల కోసం సింగరేణి ఆర్జీ-2 ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి కమ్యూనిటీహాల్‌లో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జీఎం తెలిపారు.

## ఐఎఫ్‌టీయూ జనరల్ బాడీ సమావేశం

రామగిరి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లో గురువారం ఐఎఫ్‌టీయూ డివిజన్ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై సమావేశంలో పలు అంశాలను చర్చించారు. గత కొన్ని రోజులుగా ఆర్జీ-3 ఏరియాలో ఐఎఫ్‌టీయూ నాయకత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తున్న ఐఎన్‌టీయూసీ వైఖరిని తీవ్రంగా ఖండించారు. గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్న నాయకత్వంపై ఈ మధ్యకాలంలో కేంద్ర నాయకత్వానికి సంబంధం లేకుండా ఐఎన్‌టీయూసీకి చెందిన ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు ఐఎఫ్‌టీయూ పలుకుబడిని దెబ్బతీయడానికి కుట్ర చేస్తున్నారనే విషయమై చర్చించారు. కార్మికుల హక్కులపై పోరాడాల్సింది పోయి ఐఎఫ్‌టీయూను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నారని జనరల్ బాడీ సమావేశంలో చర్చించారు. సదరు వ్యక్తులను కేంద్ర నాయకత్వం తగిన విధంగా విచారించి అదుపులో పెట్టాలని కేంద్ర నాయకత్వనికి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో నాయకులు ఆకుల వెంకన్న, నరేష్,అశోక్, రాములు, లింగయ్య, రమేశ్, రాజమౌళి, శ్రీనివాస్, రాధ, లక్ష్మి, మోహన్, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## షిఫ్టు వేళల మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న సీహెచ్‌పీ కార్మికులు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనివేళల మార్పు నిర్ణయాన్ని యాజమాన్యం ఉపసంహరించుకోవాలని కోరుతూ గురువారం ఓసీపీ-3 సీహెచ్‌పీ కార్మికులు ఇన్‌చార్జి అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. యథావిధిగా షిప్టు వేళలు కొనసాగించాలని సంతకాలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. పనివేళల మార్పు ప్రచారంలో ఉన్న పనివేళలతో అనేక రకాల ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నట్టు కార్మికులు తెలిపారు. ఉదయం 5 గంటల షిఫ్టుతో దూర ప్రాంతాల నుంచి వచ్చే కార్మికులకు అసౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. షిఫ్టు వేళల మార్పు రక్షణ, ఉత్పత్తిపై ప్రభావం చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సమయాలను యథావిధిగా కొనసాగించాలని కోరారు.